
జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజలకోసం
## కరీంనగర్
జగిత్యాల - రాజన్న సిరిసిల్ల - పెద్దపల్లి
శనివారం, 29, జూన్ 2024 | 6 పేజీలు




## శ్రీ లక్ష్మినర్సింహా స్వామిని దర్శించుకున్న జిల్లా కలెక్టర్



2లో..

## నేడు కొండగట్టు అంజన్నను దర్శించుకోనున్న
# పవన్ కళ్యాణ్





2లో..

ఏర్పాట్లును పర్యవేక్షించిన జిల్లా ఎస్ పి అశోక్ కుమార్

# వర్షం కోసం రైతుల ఎదురుచూపులు

. తూతు మంత్రంగా వర్షాలు
. రెండు కార్తెలు అయిపోయిన



2లో..

# ప్రజలపై భారం తగ్గించేందుకు కృషి





**ట్రేడ్ లైసెన్స్ ఫీజులు ఆస్తి పన్ను రేట్లు తగ్గింపు కు చర్యలు**

**పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు**

**సుల్తానాబాద్ జూన్ 28 (ప్రజా జ్యోతి)**

మున్సిపల్ పరిధిలోని ప్రజలపై పన్నుల భారం తగ్గించేందుకు కృషి చేస్తానని పెద్దపల్లి ఎమ్మెల్యే శ్రీ చింతకుంట విజయ రమణారావు అన్నారు. శుక్రవారం చైర్ పర్సన్ గాజుల లక్ష్మి రాజమల్లు గారి అధ్యక్షుతన నిర్వహించిన సుల్తానాబాద్ మున్సిపల్ సాధారణ సమావేశానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఎమ్మెల్యేకు చైర్ పర్సన్ గాజుల లక్ష్మి రాజమల్లు వైస్ చైర్ పర్సన్ బిరుదు సమత కృష్ణ మరియు పాలకవర్గ సభ్యులు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం సమావేశంలో శాసనసభ్యులు మాట్లాడుతూ నూతనంగా ఏర్పడిన మున్సిపాలిటీలో ఆస్తి పన్ను ట్రేడ్ లైసెన్స్ ఫీజులు ప్రజలపై అధికంగా పడి ఇబ్బంది పడుతున్నారని వాటిని తగ్గించేందుకు కృషి చేస్తామని త్వరలోనే ప్రజలందరికీ అనుకూలంగా ఉండే విధంగా పన్నులు విధించేలా కృషి చేస్తామని పేర్కొన్నారు రానున్న రోజుల్లో మున్సిపల్ పరిధిలో అన్ని హంగులతో అధునాతన సౌకర్యాలను కల్పించేందుకు కృషి చేస్తున్నామని 11 కోట్ల రూపాయలతో సుల్తానాబాద్ లో అంతర్గత రోడ్ల నిర్మాణం చేపడుతున్నామని అలాగే స్థానిక తెలంగాణ చౌరస్తా అంబేద్కర్ విగ్రహం వద్ద నుండి గట్టేపల్లి క్రాసింగ్ రోడ్డు వరకు 2.8 కోట్ల రూపాయలతో రోడ్డు విస్తరణ కార్యక్రమాన్ని చేపడుతున్నామని త్వరలో మరిన్ని నిధులు కేటాయించి మున్సిపాలిటీకి ఆధునిక శోభను తీసుకువచ్చేందుకు కృషి చేస్తామని పేర్కొన్నారు గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంత్రి శ్రీధర్ బాబు ను సుల్తానాబాద్ మున్సిపల్ కు ప్రత్యేక నిధులు కేటాయించేలా కృషి చేయాలని కోరినట్లు తెలిపారు అనంతరం సమావేశం పలు అంశాలపై కొనసాగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యేను పాలకవర్గ సభ్యులు పుష్పగుచ్చాలు శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ కట్ల వేణుమాధవ్ తో పాటు సిబ్బంది పలువురు పాల్గొన్నారు.

## మంత్రికి వినతి పత్రం అందజేసిన టి జి ఆర్ టి సి ట్రైనింగ్ డీజిల్ మెకానిక్ యూనియన్

**జమ్మికుంట, జూన్ 28 ( ప్రజా జ్యోతి):**



టీజిఆర్టీసీలో వివిధ డిపోలలో డీజిల్ మెకానిక్ ట్రైనింగ్ అప్రెంటిషిప్ చేసిన మెకానిక్ యూనియన్ సభ్యులు తాము గత 12 సంవత్సరాలుగా శ్రామిక్ నియామకాల కోసం ఎదురుచూస్తున్నామని గత ప్రభుత్వ నిర్లక్ష్యం వలన వయోపరిమితి ముగిసే సమయం వచ్చిందని కావున వారి వయోపరిమితి సడలించి టీజీ ఆర్టీసీలో శ్రామిక్ నియామకాలను భర్తీ చేయుటలో తమకు అవకాశం కల్పించాలని మంత్రి పొన్నం ప్రభాకర్ ను కలిసి వినతి పత్రం అందజేయగా మంత్రి సానుకూల గా స్పందించడం జరిగిందని టీజీ ఆర్టీసీ అప్రెంటిషిప్ యూనియన్ సభ్యులు ఒక ప్రకటనలో తెలిపారు.. ఈ కార్యక్రమంలో మేకల శ్రీనివాస్,భాషా వేణి భాస్కర్ యాదవ్, బీమోజు వెంకటస్వామి,ప్రభాకర్,సంపత్,తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ లక్ష్మీనర్సింహా స్వామిని దర్శించుకున్న జిల్లా కలెక్టర్

**జగిత్యాల ప్రతినిధి : జూన్ 28 ( ప్రజాజ్యోతి ) :**

మొదటి పేజీ తరువాయి

శుక్రవారం ధర్మపురి శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారి దేవస్థానమునకు జగిత్యాల జిల్లా కలెక్టర్ బి .సత్యప్రసాద్ దర్శనమునకు వచ్చిన సందర్భంగా దేవస్థానం సాంప్రదాయం ప్రకారం మేళతాళాలతో పూర్ణకుంభంతో స్వాగతించిన తదుపరి దేవస్థానం దర్శనం అనంతరం అర్చకులు ఆశీర్వచనం ఇచ్చిన తదుపరి దేవస్థానం శ్రీ కార్యనిర్వహణాధికారి సంకటాల శ్రీనివాస్ శేషవస్త్రం ప్రసాదం చిత్రపటం ఇచ్చి సన్మానించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ అన్నదానం సత్రాన్ని పరిశీలించి భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా వారికి త్రాగునీరు సదుపాయానికి ఇబ్బంది కలుగకుండా శుభ్రమైన త్రాగునీరు వసతి కల్పించాలని సూచించారు. అనంతరం గోదావరి పరిసరాలను పరిశీలించారు. వానాకాలం దృష్టిలో ఉంచుకుని దోమల నివారణకు తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల, ఆర్డీఓ మధుసూదన్, ధర్మపురి మున్సిపల్ కమిషనర్, దేవస్థానం కార్యనిర్వహణాధికారి సంకటాల శ్రీనివాస్ వేదపండితులు, సీనియర్ అసిస్టెంట్ పురోహితులు ,స్థానిక తహశీల్దార్, అర్చకులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



## నేడు కొండగట్టు అంజన్నను దర్శించుకోనున్న

# పవన్ కళ్యాణ్


మొదటి పేజీ తరువాయి

**ఏర్పాట్లను పర్యవేక్షించిన జిల్లా ఎస్ పి అశోక్ కుమార్**

**జగిత్యాల ప్రతినిధి : జూన్ 28 ( ప్రజాజ్యోతి ) :**

ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ రేపు జగిత్యాల జిల్లా కొండగట్టు లో ప్రత్యేక పూజలు నిర్వహించడానికి వస్తున్న సందర్భంగా చేయవలసిన భద్రత ఏర్పట్లను జిల్లా ఎస్ పి అశోక్ కుమార్ పరిశీలించారు. ఈ సందర్భంగా భద్రతపరంగా చేయవలసిన ఏర్పాట్లు గురించి అధికారులకు పలు సూచనలు చేశారు. అనంతరం కొండగట్టులో ఏర్పాటు చేసిన ఔట్ పోస్టు ను సందర్శించి సిసి కెమెరాలు పనితీరును పరిశీలించారు. జిల్లా ఎస్ పి వెంట డిఎస్పీ రఘు చందర్, సిఐ రవి, ఎస్ఐ రహీం, తదితరులు ఉన్నారు.





# వర్షం కోసం రైతుల ఎదురుచూపులు

**. తూతు మంత్రంగా వర్షాలు . రెండు కార్తెలు అయిపోయిన**

**జగిత్యాల ప్రతినిధి : జూన్ 28 ( ప్రజాజ్యోతి ) :**

రావా రావా రావమ్మా... వానమ్మా అంటూ రైతులు ఎదురుచూపులు ఆకాశం వైపు చూస్తున్నాయి. రెంజల్ మండలంలో గత 15 రోజుల నుండి సుమారు రెండు రోజులకు మాత్రమే వర్షాలు కురిశాయి. మృగశిర కార్తె 15 రోజుల్లో కేవలం రెండు రోజుల్లోనే వర్షాలు కురిసాయి. ఆరేద్ర కార్తె తరువాత ఒక రోజే వర్షం కురిసి వెళ్లిపోవడంతో నేటికీ 15 రోజులు నుండి 20 రోజుల వరకు అయినప్పటికీ వర్షాలు లేకపోవడంతో రైతులు దుక్కులు దున్నుకొని సిద్ధంగా ఉన్న వర్షం లేకపోవడంతో ఆకాశం వైపు ఎదురుచూపులు చూస్తున్నారు. వర్షాకాలంలో ఏదైనా బంగాళాఖాతం తో పాటు, అల్పపీడనలు ఏర్పడితే కానీ వర్షాలు సమృద్ధిగా కురిసే అవకాశం ఉంటుందన్నారు. పంటల సాగు ముందుకుపడే పరిస్థితి లేదని రైతన్నలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. నిజామాబాద్ జిల్లాలో ఆయమండలలో అక్కడక్కడ నామమాత్రంగానే వర్షాలు కురుస్తాయని అధికారులు తెలుపుతున్నారు. రెంజల్ మండలంలో సుమారు వర్షాలు లేకపోవడంతో రైతులు పంటలు పండించుకోవడానికి వెనకడుగు వేస్తున్నారు. బోరు బావుల వద్ద కూడా ఉన్న నీటితో ఎకరాల సాగు చేసేందుకు కష్టంగా ఉందని రైతులు అంటున్నారు. అక్కడక్కడ వరి నాట్లు వేసిన ఎండ వేడి తాపంతో పంటలకు కూడా నీరు బోరు బావుల నుండి సరైన మోతాదులో రాకపోవడంతో వేసిన రైతులు భయాందోళనకు గురవుతున్నారు. జూన్ నెల చివరి వరకు వర్షాలు కురగకపోతే పంటలు వేసేందుకు వెనుకంచ వేయక తప్పదని రైతులు ఆవేదనను వ్యక్తం చేస్తున్నారు. గత మే నెలలో వర్షాలు సమృద్ధిగా ఉన్నాయని అధికారులు తెలిపిన నాటి నుండి నేటి వరకు కూడా వర్షాలు లేకపోవడంతో, జూలై నుండి సెప్టెంబర్ వరకు వర్షాలు కురిసినట్లయితే పంటల నష్టం వాటిల్లుతుందని రైతులు తెలుపుతున్నారు. ఆకాశం వైపే రైతులు ఎదురుచూపులు కొనసాగుతున్నాయి.



మొదటి పేజీ తరువాయి

## కన్నుల పండుగగా శ్రీ పంచముఖ, శ్రీ రామ సాయి 13వ వార్షికోత్సవ వేడుకలు





### పూజ, అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ

**ప్రజాజ్యోతి కరీంనగర్ బ్యూరో:**
కరీంనగర్ పట్టణం 8వ డివిజన్ అలుగునూర్ పరిధిలోని శ్రీ వెంకటేశ్వర కాలనీలో గల శ్రీ పంచముఖ ఆంజనేయస్వామి, శ్రీ రామ సాయి దేవాలయ 13వ వార్షికోత్సవ వేడుకలు అంగరంగ వైభవంగా, కన్నుల పండుగ నిర్వహించారు. వేద పండితులు తిరునగిరి వెంకటాద్రి స్వామి, తిరునగిరి చక్రధర స్వామి , తాడు రిసుగుణాకర్ స్వామి, తిరునగిరి వాసు దేవ కుమార్ , లక్ష్మీ వర్ధన్ స్వామి, విష్ణువర్ధన్ స్వామి ల మంత్రోచ్చారణలతో ప్రత్యేక పూజలు , హెూమ కార్యక్రమాలు ఘనంగా జరిగాయి. దేవాలయంలోని శ్రీ పంచముఖ ఆంజనేయస్వామి, శ్రీ రామ సాయి దేవతా మూర్తులకు వార్షికోత్సవం సందర్భంగా ప్రత్యేక అభిషేక కార్యక్రమాలు నిర్వహించారు. ఇట్టి పూజా కార్యక్రమాలకు మానకొండూరు శాసనసభ్యులు కవ్వంపల్లి సత్యనారాయణ హాజరయ్యారు. భక్తులకు తీర్థ ప్రసాద వితరణ కార్యక్రమానంతరం అనంతరం అన్న ప్రసాదాన్ని అందించారు. ఇట్టి కార్యక్రమంలో దేవాలయ కమిటీ అధ్యక్షులు చిందం నరసయ్య, బొంతల కళ్యాణ్ చంద్ర, సల్ల రాజయ్య, మల్లేశం, ఐతం వెంకన్న, మహేష్ , రమేష్ బూట్ల కర్ణాకర్, సిరిపురం శ్రీనివాస్, గడప శేఖర్, నూనె మధుసూదన్, సుధాకర్ రెడ్డి, రాజిరెడ్డి, కొట్టాల శ్రీనివాస్, బొమ్మిడి విజయ్, చిందం అంజి, మృత్యుంజయం, సిద్దయ్య లతోపాటు కార్పొరేటర్ సల్లా శారద రవి, గోపు మల్లారెడ్డి, శ్రీ వెంకటేశ్వర కాలనీ ప్రజలు, మహిళల భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# వేల ఆపాలని ఖనిలో సిపిఎం నిరసన

**గోదావరిఖని , జూన్ 28, (ప్రజాజ్యోతి)**
కేంద్ర ప్రభుత్వం బొగ్గు గనుల వేలం పాటను ఆపి సింగరేణికి నేరుగా కేటాయించాలని సిపిఎం డిమాండ్ చేసింది . పార్టీ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు శుక్రవారం గోదావరిఖని ప్రధాన చౌరస్తాలో పార్టీ నాయకులు ,కార్యకర్తలు ప్లే కార్డ్స్ తో నిరసన తెలిపా. జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం.రామాచారి డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మంచిర్యాల జిల్లా శ్రావణపల్లి బొగ్గు బ్లాకును బిజెపి ప్రభుత్వం వేలంపాట వేస్తున్నదని, సింగరేణి కూడా ప్రైవేట్ సంస్థలతో వేలంపాటలో పోటీపడాలనే స్థితికి కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిందని విమర్శించారు. రాష్ట్రం నుంచి బొగ్గు గనుల శాఖ మంత్రిగా ఉన్న కిషన్ రెడ్డి హైదరాబాద్ కేంద్రంగా వేలంపాటను ప్రారంభించడం సిగ్గుచేటు అని మండి పడ్డారు. బొగ్గు గనులన్నీ ప్రైవేటు సంస్థలకు ఇచ్చిన తర్వాత సింగరేణికి మిగిలేదేముంటుందని వాపోయారు. రాష్ట్రం నుంచి 8 మంది బీజేపీ ఎంపీలు ఉండి కూడా బొగ్గు గనుల వేలాన్ని అడ్డుకోలేకపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుతం బొగ్గు గనుల నగదీకరణ పేరుతో దేశంలో ఆరు లక్షల కోట్ల విలువైన అస్తలను కేంద్ర ప్రభుత్వం ప్రైవేటు సంస్థలకు కట్టబెట్టిందని , సింగరేణికి చెందిన 22 బొగ్గు బావుల్లో బొగ్గు నిల్వలు అడుగంటి పోయాయని, కొత్త బ్లాకుల తవ్వకాలు ప్రారంభించాలని, బీజేపీ ప్రభుత్వం ఇందుకు అనుమతించకుండా మోకాలు అడ్డుతున్నదని విమర్శించారు కేంద్ర ప్రభుత్వ నిర్ణయం వల్ల తెలంగాణ కు తీవ్ర అన్యాయం జరుగుతుందని , శ్రావణపల్లి బ్లాకుతో పాటు మిగతా బ్లాక్ లను కూడా తక్షణమే సింగరేణికి అప్పగించాలని ఇందుకోసం రాష్ట్ర ప్రభుత్వం అఖిలపక్షాన్ని కలుపుకొని కేంద్రం మీద ఒత్తిడి చేయాలని డిమాండ్ చేశారు. అందుకు అనుగుణంగా రాష్ట్ర మంత్రివర్గం నిర్ణయం తీసుకొని శాసనసభ తీర్మానం చేయాలని లేని పక్షంలో ప్రజానీకాన్ని కలుపుకొని పెద్ద ఎత్తున ఉద్యమాలకు శ్రీకారం చూడుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కార్యద్శివర్గ సభ్యులు ఏ.మహేశ్వరి,జిల్లా కమిటీ సభ్యులు వేల్పుల కుమారస్వామి, నాయకులు ఎన్.బిక్షపతి, కృష్ణ కుమార్,సురేష్,క్రాంతి, కె.శివ కుమార్, కృష్ణ, మహేష్, బాలకృష్ణ, భాగ్య, దీప, అంజలి, జమున, మహేశ్వరి, సృజన, అనూష, శంకర్ పాల్గొన్నారు.




## అనర్హులకు ఇండ్లు ఇళ్ల స్థలాలు ఇచ్చిన ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి

**జమ్మికుంట, జూన్28( ప్రజా జ్యోతి):**
ప్రజా సమస్యలపై పోరాడుతూ ప్రభుత్వానికి ప్రజలకు వారధిగా ఉండే అసలైన జర్నలిస్టులకు కాకుండా అనర్హులకు తన అనుచరులకు జర్నలిస్టుల పేరుతో ఇల్లు ఇళ్ల స్థలాలు హుజురాబాద్ నియోజకవర్గ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి కేటాయించారని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ కరీంనగర్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ అరికెల్ల భానుచందర్ అన్నారు. శుక్రవారం రోజున టి డబ్ల్యూ జె ఎఫ్ జమ్మికుంట ప్రెస్ క్లబ్ కార్యాలయంలో నియోజవర్గ కమిటీ సమావేశం ను నియోజకవర్గ కమిటీ అధ్యక్షులు సౌడమల్ల యోహాన్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా హాజరైన జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ అరికెల్ల భానుచందర్ మాట్లాడుతూ జర్నలిస్టులకు ఇండ్లు, ఇళ్ల స్థలాలు, హెల్త్ కార్డులు, రైల్వే పాసులు పునఃప్రారంభం సౌకర్యం వెంటనే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కల్పించాలని అన్నారు. స్థానికంగా హుజురా బాద్ నియోజకవర్గం లో వర్కింగ్ జర్నలిస్టులుగా పనిచేస్తున్న జర్నలిస్టులకు ఎమ్మెల్యే ఇళ్ల స్థలాలు ఇవ్వకుండా మోసం చేశారని దీనిపైన రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్, జిల్లా కలెక్టర్, డిపిఆర్ఓ విచారణ చేపట్టి అర్హులైన వారికి ఇండ్లు, ఇళ్ల స్థలాలు కేటాయించే విధంగా చర్యలు తీసుకోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో హుజురాబాద్ నియోజకవర్గ అధ్యక్షులు సౌడమల్ల యోహాన్, ప్రధాన కార్యదర్శి అయిత రాధాకృష్ణ, ఉపాధ్యక్షుడు ఏబూషి సంపత్, ఖాజా ఖాన్, కొండ విజయ్,రచ్చ రవి,దేవేందర్, రాజేంద్రప్రసాద్ దితరులు పాల్గొన్నారు..



## కేంద్ర మంత్రులను కలిసిన ఎస్సి కమిషన్ సభ్యులు

**గోదావరిఖని , జూన్ 28, (ప్రజాజ్యోతి)**



జాతీయ ఎస్సి కమిషన్ సభ్యులు వడ్డేపల్లి రాంచందర్,బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రావుల రాజేందర్ కేంద్ర బొగ్గుగనుల శాఖ మంత్రి జి.కిషన్ రెడ్డి,కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ ను కలిశారు. శుక్రవారం ఢిల్లీలో వారిని మర్యాద పూర్వకంగా కలవడం ఈసందర్భంగా బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రావుల రాజేందర్ మాట్లాడుతూ రామగుండం నియోజకవర్గం లోని వివిధ సమస్యలను కేంద్రమంత్రుల దృష్టికి తీసుకెళ్లినట్లు వారు తెలిపారు.

## మాజీ ప్రధాని పీవీ నరసింహారావు జయంతి వేడుకలు

**ముత్తారం జూన్, 28 (ప్రజా జ్యోతి)**



శుక్రవారం రోజు ముత్తారం మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మాజీ ప్రధాని బహుభాష కోవిదులు స్వర్గీయ పీ.వీ నరసింహారావు జయంతి సందర్భంగా ముత్తారం మండల అధ్యక్షులు దొడ్డ బాలాజీ ఆధ్వర్యంలో జయంతి కార్యక్రమం నిర్వహించడం జరిగింది. అనంతరం పలువురు నాయకులు మాట్లాడుతూ పీవీ నరసింహారావు చేసిన సేవలను కొనియాడారు.. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ అల్లాడి యాదగిరిరావు,కిసాన్ సెల్ మండల అధ్యక్షుడు గాదం శ్రీనివాస్,మైనార్టీ సెల్ మండల అధ్యక్షుడు వాజిద్ పాష, ఓ బిసి సెల్ మండల అధ్యక్షుడు అల్లం కుమారస్వామి, ముత్తారం గ్రామ శాఖ అధ్యక్షుడు అనుము సమ్మయ్య, సోషల్ మీడియా ముత్తారం మండల ఇన్చార్జ్ కోల విజయ్,కో కో ఆర్డినేటర్ బైరి రాజు,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బొల్లినేని బుచ్చంరావు, అమ్ము వెంకటస్వామి,గుడి కొండల్ రెడ్డి,వెల్మరెడ్డి శ్రీనివాసరెడ్డి,, చేరాల వెంకటయ్య,చల్ల సది, ఆకోజు అశోక్,జక్కుల రమేష్, అనుము రామస్వామి, బాలసాని రాజ్ కుమార్,రాపెల్లి సురేందర్ తదితరులు పాల్గొన్నారు.

## అధికారులపై దాడులకు పాల్పడటం హేయమైన చర్య

**జగిత్యాల జిల్లా రవణాశాఖాధికారి వంశీధర్**

**జగిత్యాల ప్రతినిధి : జూన్ 28 ( ప్రజాజ్యోతి ) :** హైదరాబాద్ లోని రాష్ట్ర రోడ్డురవాణా సంస్థ కార్యాలయంలో జాయింట్ ట్రాన్స్ పోర్ట్ కమిషనర్ గా విధులు నిర్వహిస్తున్న రమేష్ కుమార్ పై ఆటో యూనియన్ నాయకుడు అమానుల్లా ఖాన్ చేసిన దాడికి నిరసనగా జగిత్యాల జిల్లా అధికారులు శుక్రవారం జగిత్యాల రవాణాశాఖ కార్యాలయంలో డిటిఓ జీ.వంశీధర్ ఆధ్వర్యంలో అధికారులు పెన్ డౌన్ చేపట్టారు. అనంతరం వంశీధర్ మాట్లాడుతూ విధుల్లో ఉన్న కమిషనర్ పై కొందరు దాడి చేయటం సరైనది కాదన్నారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో ఇలా దాడులకు పాల్పడటం హేయమైన చర్యగా అభివర్ణించారు. ఇటువంటి దాడులను ఖండిస్తున్నట్లు పేర్కొన్నారు. రాష్ట్ర యూనియన్ సంఘాల ఆదేశాల మేరకు దాడికి నిరసనగా జగిత్యాల జిల్లా లో పెన్ డౌన్ కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో రవాణా శాఖ సిబ్బంది, యం.వి ఐ లు వెంకన్న, రామారావు, ప్రమీల, సంపూర్ణ, అశ్రాఫ్, మొగిలయ్య, తదితరులు పాల్గొన్నారు.



# పదవి విరమణ మహోత్సవ కార్యక్రమం



## ◆ జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు మద్దికుంట భూమయ్య

**కోరుట్ల జూన్ 28 (ప్రజాజ్యోతి)**

ఎంతో మంది విద్యార్థులకు విద్యను నేర్పిన ఉపాధ్యాయులకు పదవీ విరమణ అనేది చిన్న విరామమే అని కోరుట్ల పట్టణంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు మద్దికుంట భూమయ్య పేర్కొన్నారు. ఈ మేరకు జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల లో ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు మద్దికుంట భూమయ్య పదవీ విరమణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు మద్దికుంట భూమయ్య పదవీ విరమణ తీసుకున్న సందర్భంగా శాలువాలతో సత్కరించి పుష్పగుచ్ఛాన్ని అందించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయుడు మద్దికుంట భూమయ్య మాట్లాడుతూ తాను చిన్నతనం నుండే ఒక ఉపాధ్యాయుడిగా పనిచేయాలని ఆ దిశగా విద్యను నేర్చుకొని ఉపాధ్యాయుడిగా కొలువు సాధించాలని తెలిపారు. ఎన్నో పాఠశాలల్లో ఎందరో మంది విద్యార్థులకు విద్యాతో పాటు క్రమశిక్షణ నేర్పి ఎంతోమంది విద్యార్థులని లాయర్లుగా, టీచర్లుగా, పోలీసు అధికారులుగా, తీర్చిదిద్దడం ఎంతో సంతోషాన్ని కలిగించిందని అంతటి ఆనందం ఏ ఉద్యోగం చేసినా కలగకపోవునని ఒక గొప్ప ఉద్యోగం ఉపాధ్యాయుడి ఉద్యోగమని కొనియాడారు. జన్మనిచ్చిన తల్లిని చదువు నేర్పిన గురువుని ఎప్పటికీ మరువబోమని మంచి హోదాలో ఉన్న విద్యార్థులు చెబుతుంటే కన్నీరు వచ్చేదని విద్యార్థులతో పంచుకున్నారు. ఇంతటి కష్టం ఉన్నా సరే విద్యను మర్చిపోకూడదని విద్య నేర్చుకున్న వాడు వంద మంది బలవంతులతో ఒక్కడు సమానమని విద్యార్థులకు తెలిపారు. వీడ్కోలు పార్టీకి విచ్చేసిన పెద్దలకి విద్యార్థుల తల్లిదండ్రులకు కృతజ్ఞతలు తెలిపారు. మంచి మనిషిగా మంచి ఉపాధ్యాయుడిగా తమలో ఒక్కడిగా ప్రధానోపాధ్యాయులు ఉన్నారని పొరపాట్లు చేయని ఉపాధ్యాయులు ఉండరు క్రమశిక్షణ లేని విద్యార్థులు ఉండరు అలాంటి పాఠశాలని తీర్చిదిద్ది పదవీ విరమణ తో ప్రధానోపాధ్యాయులు వెళ్లడం బాధాకరంగా ఉందని తోటి ఉపాధ్యాయ బృందం ప్రధానోపాధ్యాయుడు మద్దికుంట భూమయ్యను కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్, భానుమూర్తి ,కృష్ణమోహన్, రాజేందర్ ,యూసుఫ్ అలీ, రమేష్, కిషన్ ,సైఫోద్దీన్, కృష్ణమాచారి ,శోభారాణి, జయలక్ష్మి ,తదితరులు పాల్గొన్నారు.





# ఏ ఒక్క జిల్లాకైనా పీవీ పేరు పెట్టాలి

## రామగుండం మేయర్ డాక్టర్ అనిల్ కుమార్

**గోదావరిఖని , జూన్ 28, (ప్రజాజ్యోతి)**

ఉమ్మడి కరీంనగర్ జిల్లా నుండి విడిపోయి జిల్లాల లో ఒక్క జిల్లాకైనా పీవీ పేరు పెట్టాలని రామగుండం కార్పొరేషన్ మేయర్ డాక్టర్ బంగి అనిల్ కుమార్ కోరారు. శుక్రవారం రామగుండం పారిశ్రామిక ప్రాంతంలో మాజీ ప్రధాని పీవీ నరసింహారావు 103వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. స్థానిక ప్రధాన చౌరస్తాలోని ఐ ఎన్ టి యు సి కార్యాలయంలో జరిగిన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా నగర మేయర్ బంగి అనిల్ కుమార్, కార్పొరేషన్ అధ్యక్షుడు బొంతల రాజేష్, ఫ్లోర్ లీడర్ మహంకాళి స్వామి హాజరై పీవీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం మేయర్ మాట్లాడుతూ దేశ రాజకీయాల్లో తనదైన ముద్ర వేసుకున్న గొప్ప నాయకుడు పీవీ నరసింహారావు అని, దేశ ప్రధానిగా అనేక సంస్కరణలు తీసుకొచ్చి దేశ ఆర్థిక వ్యవస్థను గాడిలో పెట్టారని,పీవీ అడుగుజాడల్లో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు నడవాలని సూచించారు. పార్టీ పట్టణ అధ్యక్షులు తిప్పారపు శ్రీనివాస్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో కాల్వ లింగస్వామి, మాదరబోయిన రవికుమార్,



దీటి బాలరాజు, నాయిని ఓదెలు,కొప్పుల శంకర్,ఎండి ముస్తఫా,గట్ల రమేష్, సతీష్, సుతారి లక్ష్మణ్ బాబు, కళ్యాణి సింహాచలం, అల్లి శంకర్, దాసరి సాంబమూర్తి,గుమ్మడి రవి, ఆడేపు రవి, గడ్డం శేఖర్, ఫజల్ బేగ్, దామర పవన్, సర్వేష్, మాటేటి సతీష్, గజబింకర్ బాబు, గుండేటి సదానందం, గుండేటి శంకర్, సోహెల్ పాల్గొన్నారు.

# వికలాంగుల సంఘం అధ్యక్షులు నూతన నియామకం

**సుల్తానాబాద్, జూన్ 28( ప్రజా జ్యోతి):** వికలాంగులను ప్రభుత్వం ఆదుకోవాలని వికలాంగుల సంఘం అధ్యక్షులు ముదిగంటి రామచంద్రారెడ్డి అన్నారు. శుక్రవారం సుల్తానాబాద్ మండలంలో వికలాంగుల యూనియన్ ను ఏర్పాటుచేసి కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మండలంలో వికలాంగులకు సంఘ భవనం ఏర్పాటు చేయాలని వికలాంగుల సమావేశానికి ఇబ్బందులు ఎదురవుతున్నాయని వికలాంగులకు ప్రభుత్వం ఇస్తానన్న ఇంటి స్థలాలను తక్షణమే అందించాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వికలాంగులందరిని అన్ని విధాల ఆదుకోవాలని ఇల్లు నిర్మించి ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు అధ్యక్షులుగా ఎన్నుకున్న వికలాంగులందరికీ కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని సంఘ అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేస్తానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కార్యవర్గ సభ్యులు మేకల రాజయ్య. పెగడ రాజమౌళి. కడారి కిషన్ రావు. పద్మ దామోదర్. మండల వికలాంగుల సభ్యులు పాల్గొన్నారు.



# నాణ్యత ప్రమాణాలు పాటించడం లేదని రామగుండం కమిషనర్ ఆగ్రహం

## రెస్టారెంట్ నిర్వాహకులకు రూ. 20వేల జరిమానా

**గోదావరిఖని , జూన్ 28, (ప్రజాజ్యోతి)**



సరైన సానిటేషన్ లేకపోవడంతో పాటు ఆహార పదార్థాల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించడం లేదని రామగుండం కార్పోరేషన్ కమిషనర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. కమిషనర్ ఆదేశాల మేరకు కార్పొరేషన్ సానిటేషన్ విభాగం అధికారులు శుక్రవారం రామగుండం ఎన్టీపీసీ, ఎఫ్ సి ఐ క్రాస్ రోడ్స్ లోని తాజ్ ఫ్యామిలీ రెస్టారెంట్ లో తనిఖీలు చేశారు. ఫ్రిజ్ లో నిల్వ ఉంచిన చికెన్,ఇతర ఆహార పదార్థాలను గుర్తించారు. నిర్వాహకుల నుండి రూ. 20వేల జరిమానా వసూలు చేశారు. ఈ తనిఖీలలో హెల్త్ అసిస్టెంట్ కిరణ్, వైకుంఠం, ఎన్విరాన్మెంటల్ ఇంజినీర్ మధుకర్ పాల్గొన్నారు.

## ఉల్లాసంగా.. ఉత్సాహంగా

# అల్ఫోర్స్ ఇ-టెక్నో స్కూల్లో ఫుడ్ షేరింగ్ డే

**ప్రజాజ్యోతి కరీంనగర్ బ్యూరో:** విద్యార్థులకు ప్రాథమిక దశనుండే పౌష్టికకరమైన ఆహారం అందించాలని తద్వారా వారు ఉషారుగా ఉంటారని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డా|| వి. నరేందర్ రెడ్డి స్థానిక కొత్తపల్లిలోని అల్ఫోర్స్ ఇ-టెక్నో స్కూల్లో "ఫుడ్ షేరింగ్ డే"ను పురస్కరించుకొని ఏర్పాటుచేసినటువంటి ప్రత్యేక ప్రారంభోత్సవ వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పౌష్టికకరమైన ఆహారాన్ని తీసుకోవడం వలన చాలా ధృడంగా ఉండడమే కాకుండా వివిధ పనులను ఉషారుగా చేపడుతామని చెప్పారు. చాలామంది ఆహారాన్ని చక్కగా తీసుకోకపోవడం వలన వివిధ సమస్యలు తలెత్తుతాయని, కార్యకలాపాలు అసంపూర్తిగా ఉంటాయని చెప్పారు. విద్యార్థులకు రోజు చక్కటి ఆహారాన్ని అందజేయాలని తెలుపుతూ తద్వారా ధృడంగా ఉంటారని అభిప్రాయపడ్డారు. ప్రత్యేకమైన దినోత్సవాన ఆహారం యొక్క ప్రాముఖ్యతను మరియు స్నేహం యొక్క విశిష్టతను తెలియజేసిన వారు అవుతామని అభిప్రాయపడ్డారు. ఫుడ్ షేరింగ్ వివిధ దేశాలలో ప్రాచూర్యం పొందినదని, చాలా మంది దీనిని అమలుపర్చి ప్రేమపూర్వకంగా ఉంటారని చెప్పారు. మన దేశంలో సైతం ఇటీవల కాలంలో ఈ అంశానికి ప్రత్యేకత సంచరించుకున్నదని చెప్పారు. ఫుడ్ షేరింగ్లో భాగంగా పాఠశాలలో విద్యార్థులు వివిధ రకాల ఆహార పదార్థాలను తీసుకవచ్చి వారి ఉపాధ్యాయులతో మరియు స్నేహితులతో పంచుకొని ఆనందాన్ని రెట్టింపు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు ఇతర విద్యార్థులతో స్నేహపూర్వకంగా పంచుకొని బంధుత్వాలను ఏర్పర్చుకుని వాటి విశిష్టతను తెలుసుకున్నారు. వేడుకలలో భాగంగా విద్యార్థులు ప్రదర్శించినటువంటి "మై షేరింగ్ ఫుడ్ షేరింగ్ లౌఫ్లీ షేరింగ్", "టేక్ ఫుడ్ – సేవ్ లైఫ్" నాటిక చాలా ఆలోచింపచేసింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.



# లైన్స్ క్లబ్ ఆఫ్ ఎల్లారెడ్డిపేట నూతన కమిటీ ఎన్నిక






**ప్రజాజ్యోతి కరీంనగర్ బ్యూరో:**
రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేట మండలంలోని శుక్రవారం లైన్స్ క్లబ్ నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది... లైన్స్ క్లబ్ సభ్యుల సమక్షంలో గొల్లపల్లి లైన్స్ క్లబ్ నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగిందని నూతన అధ్యక్షుడు లయన్ కోట సతీష్ కుమార్ తెలిపారు. ఈ యొక్క ఎన్నికలలో భాగంగా లయన్ సెక్రటరీ నాయన భాస్కర్ రెడ్డి, ట్రెజరర్ లయన్ రావుల లింగారెడ్డి నీ ఎన్ని కోవడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు లయన్ కోట సతీష్ కుమార్ మాట్లాడుతూ. లైన్స్ క్లబ్ సమక్షంలో ఒక లక్ష రూపాయల చెక్కు అందజేయడం జరిగిందని తెలిపారు. అంతకుముందు చాలా కార్యక్రమాలు చేశామని ఇకముందు కూడా ఎన్నో ఎన్నో కార్యక్రమాలు చేయదలుచుకున్నామని అన్నారు. ఇందులో భాగంగా లయన్స్ క్లబ్ సేవా స్ఫూర్తి, మానవత దృక్పథం తో నిండి ఉండాలని అన్నారు. అవసరమైన వారిని గుర్తించి, వారికి మన తోడ్పాటు అందించడం మన కర్తవ్యం భావించాలని, మనం ఒక కుటుంబం వలె పని చేసి, సమాజానికి మంచి సేవలను అందించాలని కోరుకుంటున్నానని తెలిపారు. కంటిచూపు పరీక్షలు, కంటిచూపు ఆపరేషన్లు చేయించటం, కంటి అద్దాలు ఇవ్వటం జరుగుతుందని అన్నారు. అలాగే చెవిటి వారికి పరీక్షలు జరిపించి వారికి చెవిటి మిషన్లు పంపిణీ చేయడం లాంటి కార్యక్రమాలు చేస్తామని అన్నారు. అవిటి వారికి, కాళ్ళు లేనివారికి వీల్ చైర్స్, చంక కర్రలు, మూడు చక్రాల బళ్ళు ఇప్పించడం జరుగుతుందని అన్నారు.మూగవారికి, పరీక్షలు జరిపి వారికి 'స్పీచ్ థెరపీ' లాంటివి చేపించడం జరుగుతుందని తెలిపారు. రక్తదానం శిబిరాలు నిర్వహించి, రక్తదానాన్ని ప్రోత్సహించటం లాంటి కార్యక్రమాలు చేస్తామని అన్నారు. చక్కెర వ్యాధి ఉన్నవారికి, 'కేన్సర్' రోగులకు, 'ఎయిడ్స్' రోగులకు, 'కుష్ఠబీ రోగులకు, పరీక్షలు జరిపించి వారికి వైద్యం అందించడం చేస్తామని అన్నారు. కొన్నిచోట్ల అంబులెన్స్ సేవలు లేవని, లేని కాడ కూడా అంబులెన్స్ ఎవలు అందించడం జరుగుతుంది అన్నారు. అనాధాశ్రమాలకు, వృద్ధాశ్రమాలకు, సహాయం చేయుటంలో ఆ అనుభూతే వేరని అన్నారు.వాతావరణ కాలుష్యం, వాతావరణ పరిరక్షణ ప్రపంచ శాంతి కోసం మేము ఎంతో కృషి చేస్తామని తెలిపారు. ఆరోగ్య శిబిరాలు,గ్రామీణ ప్రాంతాల్లో ఆరోగ్య సేవలు అందిస్తామని అన్నారు. విద్యా సహాయం పేద విద్యార్థులకు పుస్తకాలు, స్కాలర్‌షిప్‌లు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు.పర్యావరణ సంరక్షణ వృక్షారోపణ, పర్యావరణ శుభ్రత కార్యక్రమాలు నిర్వహించడంలో మేము సైతం పాలుపంచుకుంటామని అన్నారు. ముఖ్యంగా చెప్పాలంటే చిన్న సన్నకారు రైతులకు అన్ని వీధాల విత్తనాలు అందజేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో క్లబ్ సభ్యులు పయ్యావుల రామచంద్ర%శీ%, ముత్యాల శ్రీనివాస్ రెడ్డి, నందికిషన్ తదితరులు ఉన్నారు.

# అక్రమ కేసులు పెడతానని ఎస్.ఐ బెదిరింపు..?

**మీడియాతో కుటుంబ సభ్యులతో కలిసి గోడు వెళ్లబోసుకున్న బాధితుడు**
**ఎస్పీ న్యాయం చేయాలని వేడుకుంటున్న కుటుంబ సభ్యులు**

**కోనరావుపేట జూన్ 28 (ప్రజాజ్యోతి):**
చేయని తప్పును ఒప్పుకోమని, అక్రమ కేసులు పెడతానని కొనరావుపేట ఎస్సై డీ. ఆంజనేయులు బెదిరింపులకు గురి చేస్తున్నాడని కుటుంబ సభ్యులతో కలిసి పోలీస్ స్టేషన్ ముందు బాధితుడు మీడియాతో తన గోడును వెల్లబోసుకున్నాడు.బాధితుడు తెలిపిన వివరాల ప్రకారం రాజన్న సిరిసిల్ల జిల్లా కోనరావుపేట మండలం నిమ్మపల్లి జై సేవాలాల్ ఊరు తండా,గ్రామానికి చెందిన నరన్ అనే వ్యక్తి ట్రాక్టర్ నడుపుతూ కుటుంబాన్ని పోషిస్తున్నాడు.గత మంగళవారం రోజున ఎస్ఐ ఆంజనేయులు తన ట్రాక్టర్ ను తీసుకొని నువ్వు స్టేషన్ కు రావాలని చెప్పగా ట్రాక్టర్లు తీసుకొని పోలీస్ స్టేషన్ కి వెళ్లానని ఎందుకు అని అడగగా నీవు దర్ర మల్లయ్య పొలం వద్ద రోడ్డును దున్ని నవని నీ పైన కేసు పెట్టి బండిని సీజ్ చేయడం జరుగుతుందని నీవు ఈ నేరాన్ని ఒప్పుకోవాలని బలవంతం చేశాడు.నేను ఎలాంటి భూమిని దున్నలేదని నాకు ఆ విషయానికి ఎలాంటి సంబంధం లేదని గత రెండు మూడు రోజుల నుంచి ప్రాధేయపడుతున్న వినకుండా వేధింపులకు గురి చేస్తూ దున్నినవని ఒప్పుకోవాలని బెదిరించాడని, నువ్వు ఒప్పుకుంటే బండి వస్తుందని లేకపోతే నీ ట్రాక్టర్ ఇక్కడే తుప్పు పట్టి పోతుందని భయపెట్టిస్తున్నాడని,నేను జీవనోపాధి నిమిత్తం ఈ బండిని ఫైనాన్సులో కొనుక్కున్నానని కుటుంబాన్ని పోసిస్తున్నానని,అక్రమంగా పోలీసు స్టేషన్లో పెట్టిన ట్రాక్టర్ ను ఇప్పించి న్యాయం చేయాలని బాధితుడు ఆవేదన చెందుతున్నాడు. ఉన్నతాధికారులు నన్ను నా కుటుంబాన్ని కాపాడాలని బండి లోపలికి వెళ్తే నాకు నా కుటుంబానికి ఉపాధి లేదని అందరము కలిసికట్టుగా చనిపోవాల్సి వస్తుందని దీనిపై




ఉన్నతాధికారులు స్పందించి న్యాయం చేసి నాకు ట్రాక్టర్ ఇప్పించగలరని బాధితుడు మలోత్ నరన్ వేడుకుంటున్నాడు.ఏది ఏమైనా మండలంలో కొన్ని భూములు,సివిల్ తగధాల్లో రెవెన్యూ అధికారులతో సంబంధిత విషయాలపై వివరణ తీసుకోకుండానే పోలీసులే ఏకపక్షంగా వ్యవహరిస్తు కేసులు నమోదు చేస్తున్నాడని బాధితులు తీవ్ర ఆవేదన చెందుతున్నారు.

**ఎస్సై ఆంజనేయులు వివరణ ...** ఇదే విషయమై కోనరావుపేట ఎస్.ఐ అంజనేయులును ఫోన్ లో వివరణ అడుగగా నరన్ అనే వ్యక్తి తప్పు చేశాడని, అందుకే తన ట్రాక్టర్ను సీజ్ చేశామని,దానిపై పూర్తి విచారణ జరుగుతుందని తెలిపాడు.

# గల్ఫ్ లోని మస్కట్-దుబాయి సరిహద్దుల్లో తప్పిపోయిన జగిత్యాల వ్యక్తి

**జగిత్యాల ప్రతినిధి : జూన్ 28 ( ప్రజాజ్యోతి ) :**
జగిత్యాల రూరల్ మండలం లక్ష్మీపూర్ గ్రామానికి చెందిన వడ్లకొండ మల్లేష్ వారం క్రితం ఓమాన్ – యూఏఈ (మస్కట్ – దుబాయి) దేశాల సరిహద్దులో తప్పిపోయాడని అతని కుటుంబ సభ్యులు ఎమ్మెల్సీ టి. జీవన్ రెడ్డిని కలిసి ఆయన సహాయాన్ని కోరారు. ఈ మేరకు స్పందించిన జీవన్ రెడ్డి మస్కట్, దుబాయి లలోని భారత రాయబారులకు, కేంద్ర విదేశాంగ మంత్రికి, ముఖ్యమంత్రి కార్యాలయానికి, జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీకి 'ఎక్స్' ద్వారా ట్వీట్ చేశారు.



## ఘనంగా పీవీ నరసింహారావు జయంతి వేడుకలు

**వేములవాడ జూన్ 28 (ప్రజా జ్యోతి):**



భారతదేశ మాజీ ప్రధాని పీవీ నరసింహారావు జయంతి వేడుకలను రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ మండలం నూకలమర్రి గ్రామంలో వేములవాడ రూరల్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు వకులభరణం శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ ఆర్థిక సంస్కరణలకు ఊతం ఇచ్చి, భారతదేశాన్ని ప్రగతి పథకంలో నడిపించిన తెలంగాణ ముద్దుబిడ్డ మాజీ ప్రధాని పీవీ నరసింహారావు అని అన్నారు. ఆయన చేసిన సేవలను కొనియాడారు.

## ఘనంగా పివి నరసింహారావు జయంతి వేడుకలు

**జమ్మికుంట,జూన్28( ప్రజా జ్యోతి):**



హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి వొడితల ప్రణవ్ ఆదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో మాజీ ప్రధాని పివి నరసింహారావు జయంతి వేడుకలు మండల కాంగ్రెస్ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి దివంగత మాజీ ప్రధాని పీవీ చిత్రపటానికి పూలమాలవేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ పీవీ నరసింహారావు ప్రధానమంత్రిగా ఉన్న సమయంలో ఆర్థిక సంస్కరణలు తేవడం జరిగిందన్నారు.ప్రపంచ దేశాలన్నీ ఆర్థిక మాంద్యంలో ఇబ్బందులు పడ్డ భారతదేశం మాత్రం తట్టుకొని నిలబడగలిగిందన్నారు.బహుభాషా కోవిదుడుగా కీర్తి గడించడం జరిగిందన్నారు.ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో వంగర గ్రామంలో పుట్టిన బిడ్డగా భారతదేశానికి ప్రధానమంత్రిగా ఐదు సంవత్సరాల పాటు సేవలందించిన మహనీయుడిగా చరిత్రలో నిలిచిపోవడం జరిగిందన్నారు.కాంగ్రెస్ పార్టీకి ఎంపీల మెజార్టీ లేకున్నా మైనార్టీ ప్రభుత్వాన్ని చాకచక్యంగా ఐదు సంవత్సరాల పాటు నడిపినటువంటి వ్యక్తిగా పేరు తెచ్చుకున్నారని వారి సేవలు కొనియాడారు..ఈ కార్యక్రమంలో హుజూరాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కొల్లూరి కిరణ్ కుమార్, నియోజకవర్గ మైనారిటీ నాయకులు యండి అఫ్సర్, హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కో-ఆర్డినేటర్ మిడిదొడ్డి రాజు,కొలిపాక శంకర్, మున్సిపల్ మాజీ చైర్మన్ వద్లూరి విజయ్ కుమార్,నేరళ్ళ మహేందర్ గౌడ్, ఖాజీపేట శ్రీనివాస్,సందమల్ల బాబు, యూత్ కాంగ్రెస్ హుజురాబాద్ అసెంబ్లీ ప్రెసిడెంట్ చల్లూరి రాహుల్,మండల మహిళా కాంగ్రెస్ నాయకురాలు లంకదాసరి లావణ్య, యేముల పుష్పలత,ఆలేటి సుశీల,దుబాసి బాబు తదితరులు పాల్గొన్నారు.

## ITI కళాశాల భవన నిర్మాణానికి స్థలాన్ని పరిశీలించిన ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి

**జగిత్యాల ప్రతినిధి :** జూన్ 28 ( ప్రజాజ్యోతి ) : జగిత్యాల జిల్లా ఐటిఐ కళాశాల ఆధునీకరణ పద్ధతిలో స్వంతభవన నిర్మాణం చేపట్టడానికి కావలసిన స్థలాన్ని ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి, అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ కార్యక్రమం లో మున్సిపల్ చైర్పర్సన్ అడువాల జ్యోతి లక్ష్మణ్, మాజీ మున్సిపల్ చేర్మెన్ పీసీసీ సభ్యులు గిరి నాగభూషణం, పీసీసీ సెక్రటరీ బండ శంకర్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు జున్ను రాజేందర్, తదితరులు ఉన్నారు.



